



# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 9 సంచిక : 212

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

ఆదివారం 4 జనవరి 2026


## వైభవంగా వాసవి క్లబ్ గవర్నర్ గా అమరా వేణు ప్రమాణ స్వీకారం

### -భారీ సంఖ్యలో పాల్గొన్న వాసవి క్లబ్ నాయకులు











**ఒంగోలు,కలంకౌంటర్ :** వాసవి క్లబ్ 2026 డిస్టిక్ గవర్నర్ గా ఉప్పుగుండూరుకు చెందిన అమర వేణు ప్రమాణ స్వీకారం శనివారం ఒంగోలు ఏ వన్ కన్వెన్షన్ నందు అంగరంగ వైభవంగా జరిగింది. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మిని(స్టేటివ్ వైస్ (ప్రెసిడెంట్ లు కలమర్లపూడి హరి(ప్రసాదరావు, కొణిజేటి సురేష్ ల ఆధ్వర్యంలో జరిగిన ప్రమాణ స్వీకార మ త్సవ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ (ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాష్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, ఎస్ఎన్ పాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ షేక్ రియాజ్, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దేవకి వెంకటేశ్వర్లు, వాసవి సత్ర సముదాయాల గౌరవాధ్యక్షులు శిద్దా సూర్య ప్రకాష్, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు చలువాది బదరీ నారాయణ, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, ఉపాస హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చవల ప్రకాష్, బులియన్ మర్చంట్ అసోసియేషన్ జిల్లా (ప్రెసిడెంట్ తాత ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ (ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్ గవర్నర్ అమరా వేణు చేత ప్రమాణ స్వీకారం. గవర్నర్ అమరా వేణు నూతన వాసవి క్లబ్ అధ్యక్షులు చేత వారి కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలను ఆర్యవైశ్యుల సేవలను కొనియాడారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దుండి రాకేష్ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు భాగస్వామి కావాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోపే వాసవి పెనుగొండ గా మార్చడం, అమరజీవి జలధార పేరు పెట్టడం, అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం, అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం, పొదిలిలో ఆర్యవైశ్యునికి జరిగిన ఇబ్బందిని వెంటనే సీఎం స్పందించి ఆర్యవైశ్యులకు న్యాయం చేయడం, ఇలా ప్రతి ఒక్క విషయంలో ఆర్యవైశ్యునికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాకేష్ అన్నారు. అనంతరం ముఖ్య అతిథులను వాసవి క్లబ్స్ నాయకులు ఘనంగా సన్మానించారు.

## దశాబ్దకాలం తర్వాత తెలంగాణలో దక్కిన విజయం ఇది

- స్థానిక సంస్థల్లో మీరు వేసిన అడుగు చాలా పెద్దది
- పంచాయతీల నుంచి మన అభివృద్ధి ప్రస్థానం మొదలుపెడదాం
- తెలంగాణకు బలమైన యువ నాయకత్వం అవసరం ఉంది
- మీ విజయం బలమైన మార్పుకి నాంది కావాలి
- తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులతో సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్







**తెలంగాణ,కలంకౌంటర్ :** "తెలంగాణ ప్రజలకు కొత్త నాయకత్వం కావాలి. పంచాయతీల నుంచి మన అభివృద్ధి ప్రస్థానం మొదలుపెడదాం. సర్పంచులు, వార్డు మెంబర్లుగా విజయం సాధించి.. మీరంతా చాలా పెద్ద అడుగు వేశారు. ఎంత పెద్ద ప్రయాణం అయినా ఒక్క అడుగుతోనే మొదలు పెడతాం. ఈ రోజు మీరు వేసిన అడుగు సరికొత్త మార్పుకు నాంది కావాలని కోరుకుంటున్నాన"ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. పోటీ చేసిన సంఖ్యలో 50 శాతం విజయం సాధించడం అభినందనీయమన్నారు. జనసేన పార్టీ మద్దతుదారులుగా విజయం సాధించిన ప్రతి ఒక్కరూ మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. శనివారం కొండగట్టు పర్యటనలో భాగంగా ఇటీవల తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున సర్పంచులు, వార్డు మెంబర్లుగా విజయం సాధించిన అభ్యర్థులు, బరిలోకి దిగిన అభ్యర్థులతో సమావేశమయ్యారు. పార్టీ నుంచి గెలుపొందిన ప్రతి అభ్యర్థికి పేరు పేరునా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున విజయం సాధించారు. మీరు మొదలుపెట్టిన ప్రయాణం కీలకమైనది. నేను పార్టీ పెట్టడానికి నాలో చైతన్యం నింపింది, నాకు ధైర్యం ఇచ్చింది తెలంగాణ నేల. నాకు తెలంగాణ పోరాట స్ఫూర్తి అంటే చాలా ఇష్టం. నేను ఇక్కడి నుంచి ఏమీ ఆశించడం లేదు. మన దేశం, మన తెలుగు నేలకు జనసేన పార్టీ తరఫున చేయగలిగిన సేవ కలసికట్టుగా చేద్దాం. తెలంగాణలో పుట్టిన పార్టీ మనది. ఇక్కడ ప్రజలకు అండగా నిలుద్దాం.

**తెలుగు ప్రజల ఐక్యత కోసం కలిసి పని చేద్దాం..** తెలంగాణకు బలమైన యువ నాయకత్వం అవసరం ఉంది. మీ స్థాయి, మీ ప్రాంతాన్ని బట్టి పోరాటం చేయండి. మీరంతా సైద్ధాంతిక బలంతో సహజంగా ఎదగాలని కోరుకుంటున్నాను. ఒక సిద్ధాంతం ఆధారంగా ఎదిగిన వారిని విభేదించడం కష్టం. అది నేను ప్రాక్టికల్ గా చేసి చూపాను. రెండు తెలుగు రా(ష్టాల రాజకీయాలు విభిన్నంగా ఉంటాయి. తెలంగాణ నేల నాకు పోరాట శక్తి ఇచ్చింది. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తట్టుకున్నాను అంటే తెలంగాణ అమరవీరులు ఇచ్చిన స్ఫూర్తే కారణం. రజాకార్ల మీద వారు చేసిన సుదీర్ఘ పోరాటం నుంచి ఎంతో స్ఫూర్తి పొందాను. సమయం ఇవ్వగలిగితే రాజకీయాల్లో మంచి స్థాయికి చేరుకోవచ్చు. 53 మంది విజయం సాధించారు. దశాబ్ద కాలం తర్వాత తెలంగాణలో దక్కిన విజయం ఇది. మీ అందరికీ ఆ కొండగట్టు ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలి. అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుంది. రెండు తెలుగు రా(ష్టాలూ క్షేమంగా ఉండాలి. తెలుగు రా(ష్టాల ప్రజల ఐక్యత కోసం కలసి పనిచేద్దాం" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ తెలంగాణ ఇంఛార్జ్, టీటీడీ ఎల్.ఎ.సి. చైర్మన్ శ్రీ శంకర్ గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు, టీటీడీ బోర్డు మెంబర్ శ్రీ బి. మహేందర్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్లూరి, పార్టీ నాయకులు శ్రీ రాధారం రాజలింగం, శ్రీ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, శ్రీ ఆర్.కె. సాగర్, శ్రీమతి శిరీష తదితరులు పాల్గొన్నారు.


- 2లో

**అమరావతిలో మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జీల నివాస భవనాల నిర్మాణాలపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు**


- 3లో

టీటీడీ నిధులతో కొండగట్టులో చేపడుతున్న నిర్మాణాలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన కార్యక్రమం దృశ్యాలు. కొండగట్టు,కలంకౌంటర్ :



# వాసవి క్లబ్ గవర్నర్ ప్రమాణస్వీకారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవకి









**ఒంగోలు, కలంకౌంటర్ :** ఒంగోలు ఏ వన్ కన్వెన్షన్ నందు వాసవి క్లబ్ గవర్నర్ గా శనివారం అమర వేణు ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దేవకి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డుండి రాకేష్ , ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్ షేక్ రియాజ్, వాసవి క్లబ్ సెంటర్ నేషనల్ ప్రెసిడెంట్ శిద్దా సూర్యప్రకాష్ లతో కలసి దేవకి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ నాయకులు కనమర్లపూడి హరిప్రసాదరావు ఆధ్వర్యంలో, కొంజేటి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ద్వారా ఆర్యవైశ్యులకి, సమాజానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని అన్నారు. నూతనంగా ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన శిద్దా సూర్య ప్రకాష్ కి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని వారిని మించి సూర్య ప్రకాష్ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, పేద ఆర్యవైశ్యులకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం ఆర్యవైశ్యులకు ఎంతో గౌరవాన్ని తీసుకొచ్చిందని, అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంచినీటి పథకానికి అమరజీవి పేరును పెట్టడం, పోలవరానికి అమరజీవి పేరును ప్రతిపాదించడం శుభ పరిణామం అని అన్నారు. ఇవన్నీ ఆర్యవైశ్యులకు దక్కిన గౌరవం అని అన్నారు. అనంతరం దేవకిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, ఉపాస హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ చవల ప్రకాష్, వాసవి సత్ర సముదాయాల గౌరవ అధ్యక్షులు శిద్దా నాగేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు చలువాది బదిరీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిభాయి పూలే జయంత్యోత్సవం



**తాడేపల్లి,కలంకౌంటర్ :** తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం అణగారిన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిభాయి పూలే జయంత్యోత్సవం ఘనంగా జరిగింది. సావిత్రిభాయి పూలే చిత్రపటానికి రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌ ళి శాఖామాత్యులు ఎస్.సవితమ్మ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళల అభ్యున్నతికి సావిత్రిభాయి పూలే చేసిన సేవలు మంత్రి సవితమ్మ శ్లాఘించారు....

# మహిళా సాధికారత కి సావిత్రిబాయి పూలే పునాది వంటిది.



**కర్లపాలెం (బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** సావిత్రిబాయి పూలే మహిళా సాధికారతకు పునాది వంటిదని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఇనకొల్లు పోలీసు రావు అన్నారు.శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను కర్లపాలెం మోడల్ ప్రైమరీ స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ సావిత్రి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలని, భారతదేశంలో తొలి బాలిక పాఠశాలను స్థాపించిన ఘనత ఆమెది అన్నారు. అలనాటి సమాజంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడిన మహిళా మహారాణి సావిత్రిబాయి పూలే అన్నారు. అందుకే ఆమె జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు కొమ్ము విమలమ్మ , డిఎల్ ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు బి .రాజేష్, దీన మనోజ్, శారద, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తిరువూరు శ్రీవాహిని ఇంజ నీరింగ్ కళాశాలలో బాలోత్సవం




**తిరువూరు,కలంకౌంటర్ :** తిరువూరు శ్రీవాహిని ఇంజ నీరింగ్ కళాశాలలో తిరువూరు బాలోత్సవం 4వ పిల్లల పండు గను ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతి భను వెలికితీయడానికి బాలో త్సవం ఎంతో దోహ దపడు తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల స్థాయి నుంచి విద్యార్థులకు వివిధ రకాల ఆటలు, పాటలు, డాన్సు పోటీలతో పాటు, మట్టితో బొమ్మల తయారీ, క్విజ్, వ్యాసరచన, కోలాటం వంటి పోటీలు నిర్వహించి వారిలోని కళా నైపుణ్యాలను, తెలివి తేటలను బయటకు తీయించటం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ పోటీలు సాయంత్రం నాలుగు గంటల వరకు కొనసాగుతాయని బాలోత్సవం ప్రధాన కార్యదర్శి ఎం.హరికృష్ణ తెలిపారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ




**దర్శి,కలంకౌంటర్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ తరపున అద్దంకి రోడ్డు లోని ఎన్ఎస్పి కాలనీలో నివాసము ఉన్న ఇద్దరూ నిరుపేద మహిళలకు ఒక నెలకు సరిపడా 5000 రూపాయలు విలువగల నిత్యవసర వస్తువులు పండ్లు అందజేశారు. ఈ నిత్యవసర సరుకులను లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ సెక్రటరీ పానుగంటి. బి వి. సత్యనారాయణ గుప్తా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్యాట్ మార్కెటింగ్ చైర్మన్ కల్లూరి. విద్యాసాగర్ రెడ్డి , క్లబ్ సెక్రటరీ పానుగంటి . బి.వి సత్యనారాయణ గుప్తా , చింతా తిరుపతి రెడ్డి , పాలకొలను పాపిరెడ్డి పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ రాష్ట్రానికి ఇది ఘనమైన ఆరంభం: సీఎం చంద్రబాబు

**అమరావతి,కలంకౌంటర్ :** పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి తొమ్మిది నెలల కాలానికి (ఏప్రిల్–డిసెంబర్ 2025) దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం పెట్టుబడి ప్రతిపాదనల్లో ఏపీ ఏకంగా 25.3 శాతం వాటాను దక్కించుకుంది. ఈ విషయాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా తన తాజా ఆర్థిక నివేదికలో వెల్లడించింది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (జవీ×జు) డేటా ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మేగజైన్ ఓ కథనం వెలువరించింది.దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని, కొత్త సంవత్సరానికి బలమైన ఆరంభమని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వ ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల వల్లే ఇది సాధ్యమైందని స్పష్టం చేశారు. ఃఃఇది ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభవార్త, కొత్త సంవత్సరానికి ఘనమైన ఆరంభం. మా ముందుచూపుతో కూడిన విధాన సంస్కరణల ప్రభావాన్ని, ప్రత్యేకించి, సకాలంలో మరియు పారదర్శకంగా ప్రోత్సాహకాల పంపిణీ కోసం ఎస్క్రో-ఆధారిత యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం, అలాగే స్పష్టమైన, రంగాల వారీ విధానాలను ప్రవేశపెట్టడం వంటి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కార్యక్రమాల ప్రభావాన్ని ఇది ప్రతిబింబిస్తుందిఃః అని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంపై నమ్మకముంచి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చిన ఇన్వెస్టర్లకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# అమరావతిలో మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జీల నివాస భవనాల నిర్మాణాలపై మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు

- అమరావతిలో 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మాణంలో ఉన్నాయన్న నారాయణ
- ఏప్రిల్ నాటికి పూర్తి చేసి హ్యాండోవర్ చేస్తామన్న మంత్రి
- వర్షాల కారణంగా కొన్ని పనులు ఆలస్యమయ్యాయని వెల్లడి

**అమరావతి,కలంకౌంటర్ :** ఏపీ రాజధాని అమరావతిలో రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జీల కోసం నిర్మిస్తున్న నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్‌లో పూర్తి చేసి హ్యాండోవర్ చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ఫ్లాట్లు నిర్మాణంలో ఉన్నాయని వెల్లడించారు. వీటిలో 186 బంగ్లాలు, మిగతా 3,840 భవనాలు అపార్ట్‌మెంట్ మోడల్లో రూపొందిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ ఏడాది అమరావతిలో ఎక్కువ వర్షాల కారణంగా కొన్ని పనులు ఆలస్యమయ్యాయని తెలిపారు. అయితే, ప్రస్తుతం అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మంత్రుల బంగ్లాలు ఎక్కువ భాగం ఇప్పటికే పూర్తయినట్లు, జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుది దశకు చేరిందని, అలాగే అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్ కూడా తుది దశలో ఉన్నాయని తెలిపారు. 500 నివాస సముదాయాలను మినహా మిగతా భవనాలను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని నారాయణ చెప్పారు. అన్ని భవనాలు పూర్తయిన తర్వాత, జీఏడీ (General Administration Department)కి హ్యాండ్ ఓవర్ చేస్తామని, వారు కేటాయింపు ప్రక్రియను చేపడతారని వెల్లడించారు. అలాగే, అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ జనవరి 7న జారీ చేస్తామని, ఇంకా 4.5 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ఇందులో 2 ఎకరాలు ఇచ్చేందుకు రైతులు సుముఖంగా ఉన్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, రాష్ట్ర మంత్రులు, అధికారులు, జడ్జీలు కోసం ఆధునిక, సౌకర్యవంతమైన నివాస వసతులు అమరావతిలో అందుబాటులోకి వస్తాయి.

# సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతి,కలంకౌంటర్ :** భారత దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యంగా మహిళా సాధికారిత కోసం జీవితాంతం పరితపించిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. బీసీ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ...సంఘసంస్కర్త పోరాటయోధురాలు. వర్తమాన కాలంలో కూడా మహిళల అభివృద్ధికి అనేక ఆటంకాలు చూస్తున్నాము. అలాంటిది దాదాపు 200 సంవత్సరాల క్రితం మహారాష్ట్ర లాంటి ఆధిపత్య వర్గాల పెత్తనం ఉన్న రోజులలో జన్మించిన సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ముఖ్యంగా మహిళా సాధికారిత కోసం జీవితాంతం పరితపించడమే కాకుండా తాను నమ్మిన ఆశయాల సాధన కోసం భర్తతో కలిసి పోరాటం చేశారు. ఉపాధ్యాయులే కాకుండా వారు రచయిత్రికూడా. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచ చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే క్ష్మ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేశారు. చాలామందికి ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా క్ష్మల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి. అందుకే ఆమె మనందరికి స్ఫూర్తి ప్రదాత




**మహిళా విద్యాలయాల మధ్య తొలి మహిళ ఉపాధ్యాయురాలు విగ్రహం సముచితం..** సామాజిక మార్పు కోసం ప్రయత్నిస్తున్న పెద్దల కృషి ఫలితంగా నేడు మహిళాయూనివర్సిటి సమీపంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి విగ్రహం ప్రారంభం అవుతుండటం సంతోషించ దగ్గ విషయం మాత్రమే కాదు సముచితమైనది కూడా... ఎందుకంటే సావిత్రీబాయి పూలే మహిళా సాధికారిత కోసం జీవితాంతం పరితపించిన సంఘసంస్కర్త భారత దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు. మహిళా యూనివర్సిటీ ఒక వైపు డిగ్రీ, జూనియర్ మరియు పాలటెక్నికల్ కళాశాలలు మధ్య విగ్రహం ఏర్పాటు చేశారు. వేలాది మంది విద్యార్థినులు విద్యనభ్యసించి అటు వైపుగా సంచరించే ప్రాంతంలో సావిత్రిబాయి పూలే విగ్రహం ఉంటే మొత్తం మహిళలకు స్ఫూర్తిని ఇస్తుంది. సావిత్రిబాయి పూలే విద్య ద్వారానే మహిళా సాధికారిత వస్తుంది అని నమ్మడమే కాదు తొలి పాఠశాలను ప్రారంభించారు. ఇక్కడ చదువుతున్న ప్రతి విద్యార్థి కళాశాలలో చదువుకుని పూలే విగ్రహాన్ని చూస్తే తమ కర్తవ్యం గుర్తుకు తెచ్చుకుంటారు. తాము అభివృద్ధి చెందటంతో పాటు తోటి మహిళా చైతన్యానికి ప్రయత్నం చేయాలి అందుకు ప్రేరణగా సావిత్రిబాయి పూలే విగ్రహం దోహదపడుతుందని నేను విశ్వసిస్తున్నాను.

**పూలే ఆలోచనలే జగన్ పాలనా ప్రాధాన్యతలు..** మహిళా సాధికారిత కోసం జీవితాంతం పరితపించిన సావిత్రిబాయి పూలే ఆలోచనలకు అనుగుణంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పనిచేసింది. ఆర్థిక స్వతంత్రం ఆడబిడ్డకు అవసరం అని గుర్తించి అమ్మవడి పథకం, 32 లక్షల ఇల్లస్టలాలు రాష్ట్రంలో మంజులు చేస్తే వాటిని మహిళల పేరుతో రిజిస్ట్రేషన్ చేశారు. ఆడబిడ్డల రక్షణ కోసం మహిళా పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు చేశారు. రాజకీయ పదవులలో 50 శాతం తగ్గకుండా బలహీన వర్గాలు , మహిళలలను నియమించారు. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన ప్రతి పథకం మహిళ కేంద్రంగా ఉండే విధంగా ఆలోచనలు చేసి అమలు చేశారు.. వారి రాజకీయ సంకల్పం వల్ల అనేక మంది రాజకీయ పదవులలో రాణిస్తున్నారు. జగన్ మోహన్ రెడ్డి గారి రాజకీయ సంకల్పానికి నేను ఒక ఉదాహరణ కావడం నాకు లభించిన గౌరవం. సంఘసంస్కర్త స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించిన డాక్టర్ శిరీష వారి స్ఫూర్తితో బలహీన వర్గాల మరియు మహిళల అభ్యున్నతికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు తిరుపతి తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం,తదితరులు ప్రజాప్రతినిధులు , సీనియర్ నాయకులు, బీసీ సంఘర్షణ సమితి నేతలు పాల్గొన్నారు.

# ఇస్కాల సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ



**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రముఖ కొబ్బరికాయల వ్యాపారి కీర్తిశేషులు ఇస్కాల సుబ్రహ్మణ్యం (బుజ్జి) ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి సోదరులు ఇస్కాల మురళీకృష్ణ ధర్మపత్ని శోభారాణి చేతుల మీదుగా వందమందికి పైగా నిరుపేదలకు దుప్పట్లు ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ కీర్తిశేషులు ఇస్కాల సుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇస్కాల సుబ్రహ్మణ్యం బ్రతికున్న సమయంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, మానవతా ప్రెసిడెంట్ గుర్రం చిన అల్లూరయ్య (GCA), వారి కుటుంబ సభ్యులు ఇస్కాల శ్రీను దంపతులు, ఇస్కాల ప్రతాప్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# బంటుమిల్లి శివాలయంలో ఆరుద్రోత్సవం



ప్రత్యేక పూజలు అనంతరం ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ గంగా పార్వతి సమేత చంద్రమోలేశ్వర స్వామి

**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రమోళీశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం పుష్య శుద్ధ పౌర్ణమి ఆరుద్రోత్సవం ( శివ ముక్కోటి) వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త జోస్యుల విజయ్ సారధ్యంలో జరిగిన ఈ ఆరుద్రోత్సవంలో తొలుత శ్రీ గంగా పార్వతీ సమేత చంద్రమోళీశ్వర స్వామి వారికి ఉదయం మహన్యాస పూర్వక పంచసూక్త సహిత పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం మంత్రపుష్పం తీర్థప్రసాదాలు విస్తరణ జరిగింది అలాగే సాయంత్రం పార్వతి అమ్మవారికి దేవి ఖడ్గమాల యుక్త కుంకుమార్చన సోడా చూపచార పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం సహస్రదీపాలంకరణ కార్యక్రమం వైభవంగా జరిగింది భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారి అమ్మవారి కృపకు పాత్రులు అయినారు.

# శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం










**కొండగట్టు,కలంకౌంటర్ :** టీటీడీ నిధులతో కొండగట్టులో చేపడుతున్న నిర్మాణాలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన కార్యక్రమం దృశ్యాలు.









## డిగ్రీ కళాశాలలో సావిత్రిబాయిపూలే జయంతి వేడుక



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ::సావిత్రిబాయి పూలే జయంతి ::వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల సెమినార్ హాల్లో జరిగిన ఈ వేడుకలో ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్ .జగన్ మోహనరావు తొలుత సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని ::భారత దేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం:: గా జరుపు కోవడం మహిళలకు దక్కిన గౌరవంగా ప్రిన్సిపాల్ అభిప్రాయం వ్యక్తం చేశారు. చదువు ప్రాధాన్యాన్ని వివరించిన గొప్ప సంఘ సేవకురాలిగా, మహిళల హక్కుల కోసం పోరాడిన తొలి తరం మహిళా ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా సావిత్రిబాయి పూలేను ప్రిన్సిపాల్ జగన్మోహన్రావు అభి వర్ణించారు . కళాశాలలో ఉన్న మహిళా అధ్యాపకులు ఐ .క్యు. ఏ.సి కోఆర్డినేటర్ ఆర్. హిమాలినీ దేవి, సీనియర్ అధ్యా పకురాలు జ్యోత్స్న ,రత్నలను ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు .ఈ సదస్సు కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ జ్యోత్స్న సారధ్యంలో జరిగింది. .ఈ వేడుకలో వాణిజ్య శాస్త్ర విబాగా ధిపతి ఆర్.హిమాలినీ దేవి మాట్లాడుతూ ::సమాజంలో క్ష్మ పాత్ర ప్రముఖమైనదని, అటువంటి క్ష్మలను గౌరవించిన ప్రతి సమాజం వృద్ధి చెందిందః:ని అన్నారు.ఈ సదస్సులో విద్యార్థినిలతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి సేవలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు కుటుంబం




**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం, వలేటివారిపాలెం మండలం మాలకొండలోని శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన సతీమణి సౌజన్య, కుమారులు అవినాష్, సందీప్ స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గోశాలకు వెళ్లి గోవులకు పండ్లు నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం అన్నదాన సత్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించి, భక్తులకు ప్రసాదం వడ్డించారు. పదార్థాల నాణ్యత గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అన్నదాన సత్రం పరిశుభ్రంగా ఉండేటట్లు జాగ్రత్త తీసుకోవాలని, భక్తులకు ఇబ్బంది కలగకూడదని అధికారులకు సూచించారు. అమ్మవారి కొండపై నుంచి దిగివచ్చే మెట్లు మార్గంలో అనుమతి లేకుండా తినుబండారాలు అమ్ముతుండడాన్ని ఎమ్మెల్యే గమనించి, వాటిని అక్కడి నుంచి తొలగించాలని ఈవోను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మండల ఆలయ ఈవో చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కందుకూరు పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు కాకుమాని హర్ష, ప్రగడ నరసింహం, పరిటాల భాస్కర్, చుండి అక్కయ్య, కామినేని అశోక్ తదితరులు ఉన్నారు.

## జీవితాలను నాశనం చేసే మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు - జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్





**విజయనగరం,కలంకౌంటర్ :** మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు వివరించాలనే సంకల్పంతో విశాఖపట్నం రేంజ్ పరిధిలోని పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు సాగిన అభ్యుదయ సైకిలు యాత్ర నేటితో ముగియనుండడంతో సంఘీభావంగా జిల్లాలో 3 కి॥మీ॥ల 'వాక్ థాన్'ను నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ జనవరి 3న తెలిపారు. విజయనగరం పట్టణం బాలాజీ జంక్షను నుండి మూడు లాంతర్లు వరకు నిర్వహించిన వాక్ థాన్ జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిధిగా హాజరై, వాక్ థాన్ ను ప్రారంభించి, వాక్ థాన్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను ప్రజలకు వివరాలించాలనే సంకల్పంతో రేంజ్ ఐజిపి గోపీనాథ్ జట్టి రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాలను కవర్ చేస్తూ 'అభ్యుదయ సైకిలు యాత్ర'ను నిర్వహించారన్నారు. ఈ యాత్ర విజయనగరం జిల్లాలో దాదాపు అన్ని మండలాలను కవర్ చేస్తూ నిర్వహించి, ప్రజలు, యువతకు మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాల పట్ల చైతన్యపర్చామన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని ముగింపుకు చిహ్నంగా జిల్లాలో వాక్ థాన్ నిర్వహించామన్నారు. చాలామంది యువత తెలిసి తెలియని వయస్సులో కుతూహలంతోను, తోటి స్నేహితుల ఒత్తిడితోను డ్రగ్స్ను వినియోగించి, వాటికి బానిసలుగా మారుతూ, చివరకు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ ప్రభావం వాటిని వినియోగించే వ్యక్తుల ఆరోగ్యంపైనే కాకుండా, వారి కుటుంబ బంధాలు, అనుబంధాలు పైనా ప్రభావం చూపుతుందన్నారు. అంతేకాకుండా, డ్రగ్స్ ప్రభావంతో నిర్దేశించుకన్న లక్ష్యాలను చేరుకోలేరని, వృత్తి, చదువు, మానసిక స్థితిపైనా ప్రభావం చూపుతుందని, ఆర్ధిక ఇబ్బందులకు గురికావడం, నేరస్థులుగా మారే పరిస్థితులను కల్పిస్తుందన్నారు. కావున, జీవితాలను అంధకారంలోకి నెట్టేసే ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని. డ్రగ్స్ జోలికి పోవద్దని యువతకు జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. గంజాయి, మాదకద్రవ్యాలను (డ్రగ్స్) వినియోగించినా, విక్రయించి, రవాణకు పాల్పడినా చట్టాన్ని ఉల్లంఘించినట్లేనన్నారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, కేసులు నమోదవ్వడంతో చిక్కులు తప్పవని, చివరకు శిక్షలకు గురైతే జీవితాలు నాశనం అవుతాయన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించి, వ్యవహరించాలన్నారు. గత కొన్ని మాసాలుగా జిల్లా పోలీసుశాఖ చేపట్టిన చర్యలు ఫలితంగా గంజాయి తగ్గుముఖం పట్టిందన్నారు. జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలు కూడా చేయూతను అందించాలని, మీ స్నేహితులు, బంధువులకు డ్రగ్స్ దుష్ప్రభావాలను వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు అందుకోవాలని, విజయనగరం జిల్లాను డ్రగ్స్ ఫ్రీ జిల్లాగా మార్చేందుకు ప్రతీ ఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషి చేయాలని ప్రజలను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఇన్చార్జ్ డిఎస్పీ ఆర్.గోవిందరావు, సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, టి.శ్రీనివాసరావు, సిహెచ్.సూరి నాయుడు, బి.లక్ష్మణరావు, ఈ.నర్సింహమూర్తి, ఆరఐ ఎన్.గోపాల నాయుడు, పోలీసు అధికారులు, సిబ్బంది, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 600 సంవత్సరాల చరిత్ర కలిగిన జగన్నాథ స్వామి దేవాలయంలో అన్న ప్రసాద వితరణ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం జగన్నాధపురం లో వేంచేసి ఉన్న సుభద్ర బలరామ సమేత జగన్నాథ స్వామి దేవాలయం నందు ధనుర్మాసాన్ని పురస్కరించుకుని విశిష్ట పూజలు నిర్వహించి ఈరోజు స్వామివారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమరకాని పరబ్రహ్మం శ్రీలంకిశెట్టి బాలాజీ జగన్నాథ స్వామి దేవాలయ చైర్మన్ శ్రీ గంపల దుర్గ భవాని, కార్పొరేటర్ పినిశెట్టి ఛాయాదేవి,సమత కీర్తి, మండల పార్టీ అధ్యక్షులు గల్లా తిమోతి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిచ్చయ్య,దేవాలయ ట్రస్ట్ సభ్యులు జనసేన పార్టీ ఇన్చార్జులు వీర మహిళలు వివిధ దాలో ఉన్న ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# పాస్ పుస్తకాల్లో ఉన్న తప్పులన్నీ వారంలో అధికారులు సరి చేయాలి - ఎమ్మెల్యే ఇంటూరి


● అప్పుడు సైకో ఫోటోలు - ఇప్పుడు రాజముద్ర ● కూటమి ప్రభుత్వం వచ్చాకే పల్లెల్లో అభివృద్ధి పనులు





**కందుకూరు, కలంకౌంటర్ :** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం కందుకూరు మండలం విక్కిరాలపేటలో శనివారం పండుగ వాతావరణంలో జరిగింది. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు చేతులు మీదుగా 495 మంది రైతులకు సరికొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి రైతులంటే వల్లమాలిన ప్రేమ అని, ఏడాదికి 20వేల రూపాయలు చొప్పున రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వంలో సైకో ముఖ్యమంత్రి పాస్ పుస్తకాల మీద, హద్దురాళ్లపైన తన ఫోటో వేసుకొని వికృతానందం పొందారని విమర్శించారు. రీసర్వే పేరుతో రైతులను ఇబ్బందులు పాలు చేశారని, అవన్నీ రైతులు గుర్తుపెట్టుకుని గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాత పాసు పుస్తకాల స్థానంలో, రాజముద్రతో కూడిన పుస్తకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు.గ్రామంలో ప్రస్తుత అందజేస్తున్న 495 పాస్ పుస్తకాలలో ఇంకా కొన్ని తప్పులు కనిపిస్తున్నాయని, వాటిని వారంలోపు సరి చేయాల్సిందేనని అధికారులకు ఎమ్మెల్యే అల్టిమేటం జారీ చేశారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవన నిర్మాణం, చెక్ డాం పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వంలో అనాలోచిత నిర్ణయాల వల్ల పల్లెల్లో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఎమ్మెల్యే నాగేశ్వరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి తహసిల్దార్ హుస్సేన్ మండల అభివృద్ధి అధికారి రతన్ జ్యోతి డి ఎల్ పి ఓ కృష్ణమోహన్, మండల వ్యవసాయ అధికారి ఎస్కే అబ్దుల్ రహీం ఎస్ కే అబ్దుల్ రహీం, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయికిరణ్, మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి పార్టీ నాయకులు , రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..


VAARAHI
SILKS
Threads of Luxury, Woven with love...



Patola Banaras | Kanjeevaram | Paithani | Organza | Chikankari | Soft Pattu | Muslin
Bandhini | Kanchi Tissue | Crush Tissue | Designer Tussar | Georgette | Fancy | Ikkat
VAARAHI SILKS Ph. 91000 03343 | www.vaarahisilks.com
Road No. 36, Jubilee Hills | Road No.1, Kukatpally.
SCAN TO FOLLOW US ON
INSTAGRAM FACEBOOK



# అరుణాచలంలో రూమ్స్

Estd.: 2016 ఓం శ్రీ అరుణాచలేశ్వరాయ నమః Regd. No. 56



శ్రీ అరుణాచలేశ్వర స్వామి



ఆర్యవైశ్య వాసవీ నిత్య అన్నదాన సత్రం ట్రస్ట్
SRI ARUNACHALESWARA SWAMY ARYA VYSYA
VASAVI NITHYA ANNADANA SATHRAM TRUST
మా బ్రాంచిలు : తిరుచానూరు, వారణాసి
కొత్త నెం. 19,20 పాత నెం. 32, 33, 9వ స్ట్రీట్,
మరియమ్మకోవెల వీధి, చిన్నమరియమ్మ అలయం ఎదురుగా,
మనలూర్‌పేట రోడ్, తిరువణ్ణామలై - 606603
Office Cell : 9493482811,9363259583,
8297482811, 9704863635
Scan for Location
NEW BUILDING


# క్యాలండర్ ఆవిష్కరించిన ఎం ఎల్ ఎ కాగిత కృష్ణ ప్రసాద్




**బంటుమిల్లి,కలంకౌంటర్ :** కలం కౌంటర్ 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్

# పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమే

● విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి.

● 2026 పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** నిర్దిష్ట ప్రణాళికతో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమేనని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగర పరిధిలోని కృష్ణా విశ్వవిద్యాలయంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన మార్చ్ 2026 పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. దీనికోసం ప్రతి పాఠశాలకు ఒక జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామని, వారు వారికి కేటాయించిన పాఠశాలను సందర్శించి, పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపాలి అని సూచించారు. ముఖ్యంగా ప్రతి అధికారి, వారి పాఠశాలలో చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి జాబితా తయారు చేయాలని, వారు ఏఏ సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో సంబంధిత తరగతి ఉపాధ్యాయుల సహకారంతో తెలుసుకుని, దాని ప్రకారం ఆ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కేవలం స్లిప్ టెస్ట్ లు మాత్రం పెట్టడమే కాకుండా ఆ విద్యార్థి చదువులో వెనుక పడటంలో ఉన్న ప్రతికూల కారకాలు తెలుసుకోవాలని, ముఖ్యంగా కుటుంబ పరంగా విద్యార్థిని ఏమైనా కలవరపెట్టే అంశాలు ఉన్నా వారి తల్లిదండ్రులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, అవసరమైతే పరీకాలం సమయంలో అటువంటి విద్యార్థులను బంధువుల గృహాల్లో ఉంచే విధంగా చూడాలన్నారు. తద్వారా ఆహ్లాదకర వాతావరణం కల్పించడం ద్వారా విద్యార్థులు ప్రశాంతంగా చదివి ఉత్తీర్ణత పొందుతారని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కూన రాంజీ, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పలు విభాగాల ఏర్పాటుకు ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ





**మార్కాపురం,కలంకౌంటర్ :** నూతనంగా ఏర్పాటైన మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని శనివారం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణాన్ని, వివిధ విభాగాల నిర్వహణకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఎస్పీ పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో డిసిఆర్బీ, స్పెషల్ బ్రాంచ్, ఐటి కోర్, డిపిఓ తదితర కీలక విభాగాలను ఏర్పాటు చేయుటకు అనువైన పలు ప్రదేశాలను జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా పోలీస్ కార్యాలయానికి అనుబంధంగా ఉన్న క్వార్టర్స్ చుట్టూ ఉన్న ప్రాంతాలను పరిశీలించి, అక్కడ మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ సిబ్బందికి అవసరమైన వసతులను మెరుగుపరచాలని, కార్యాలయాల్లో సమర్థవంతమైన నిర్వహణ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పి యు నాగరాజు,ఎఆర్ డిఎస్పీ కె. శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ యం. శ్రీనివాసరావు, మార్కాపురం సిఐ యం. సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్ఐలు సైదులు బాబు మార్కాపురం రూరల్ ఎస్ఐ అంకమ్మరావు, పెద్దారవీడు ఎస్సై సాంబశివయ్య ,సిబ్బంది ఉన్నారు.






Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com